

# ఏక్‌తార

## ఏకవాక్య కవితాధార

VP పబ్లిషర్స్

## విషయసూచిక


| | | | |
|---|---|---|---|
| | ముందుమాటలు | | 5 |
| | తారా పరిచయం | | 25 |
| 1. | తారా పద్మాలు | పద్మ శ్రీరాం వంగర | 33 |
| 2. | శ్రీధా(తా)రలు | శ్రీనివాసరావు | 39 |
| 3. | కృష్ణ సమీరాలు | కళ్యాణ్ కృష్ణ కుమార్ కరణం | 44 |
| 4. | చంద్రతారలు | చంద్రశేఖర్ వంకాయపాటి | 49 |
| 5. | విజయచంద్రికలు | విజయదుర్గ | 53 |
| 6. | కృష్ణ తారంగం | బాలా కృష్ణవేణి చావలి | 57 |
| 7. | భారతి తారలు | భారతి కాట్రగడ్డ | 61 |
| 8. | గాయత్రి గమకాలు | గాయత్రి కనుపర్తి | 65 |
| 9. | తారాగీతికలు | హంస గీతి | 69 |
| 10. | సిరిమువ్వల సరులు | జయశ్రీ మువ్వా | 73 |
| 11. | అక్షర శరాలు | ఝాన్సీరాణి ఎస్. | 77 |
| 12. | మనోస్వరాలు | లక్ష్మీరాధిక | 81 |
| 13. | హృదయ స్పందనలు | లక్ష్మి వేలమూరి | 85 |
| 14. | చుక్కల పహారా | మంజు యనమదల | 89 |
| 15. | పద్మరేఖలు | పద్మజ కాకరపర్తి | 93 |
| 16. | సొగసుపూలవాన | పద్మావతి యం.వి.యస్. | 97 |
| 17. | కీర్తి కిరణాలు | శ్రుత కీర్తి | 101 |
| 18. | కన్యకనకాలు | సుకన్య బీగూడెమ్ | 106 |

| | | | |
|---|---|---|---|
| 19. | మౌనాక్షరాలు | వాణి కోరటమద్ది | 110 |
| 20. | భావ సమీరాలు | వైష్ణవి శ్రీ | 114 |
| 21. | వాగ్మీయ వీచికలు | కిరణ్ వాగ్మి | 118 |
| 22. | కోటి పలుకులు | కోటేశ్వరరావు మట్టా | 122 |
| 23. | నాగావళి | నాగ త్రినాథ్ | 126 |
| 24. | పరమేశ్వరుని కృప | పాండురంగారెడ్డి | 130 |
| 25. | వీణారవాలు | ప్రవీణ్ రెడ్డి చిన్ని | 134 |
| 26. | తా"రాజు"లు | రాజేష్ యాళ్ళ | 136 |
| 27. | మౌనధారలు | సతీష్ సిష్టి | 140 |
| 28. | తారకుసుమాలు | సురేష్ సి.వి. | 144 |
| 29. | 'కల'వరాలు | సురేష్ కుమార్ సర్వేపల్లి | 146 |
| 30. | తారా కిమ్మీరం | సోమయాజి ఆర్క | 149 |
| 31. | మనసు పలికే | శ్రీహరి కోగంటి | 153 |
| 32. | 'శ్రీ' మంజీరాలు | శ్రీనివాస్ మల్లీడి | 157 |
| 33. | శ్రీవిప్ర సుమాలు | వినాయక ప్రసాద్ చేవూరి | 161 |
| 34. | విశ్వతారలు | విశ్వకర్మ యస్.యన్.ఆర్. | 165 |


---

## తారా పద్యాలు

– పద్మా శ్రీరాం వంగర, హైదరాబాద్

1. ఈ పిల్లగాలికి పనేం ఉండదు ... ఊరకే జ్ఞాపకాల్ని కదిలిస్తోంది...
2. కుశలమడిగితే కదలిపోయిందేవిటో...దారిలో ఎదురయిన వృద్ధురాలు
3. ఇంటికెళ్ళాలంటే ఎదురుచూసేవారెవరూ లేరు ... నువ్ రాసిన ఉత్తరం తప్ప
4. నిద్రకి సిగ్గెక్కువ ... కనుల తలుపులు మూసాకే వస్తూంటుంది...
5. నువ్వొస్తున్నావని కలకు అసూయ.. కంటికి నిదురే రాకుంది...
6. నీకు నేను గుర్తున్నానా ... రాలుతూ ధరిత్రిని పలకరిస్తోంది పువ్వు
7. అనుమానం నాటేసావుగా ... కలతమొక్కలే మదివనమంతా...
8. రుధిరం పొంగుతోందట రాతిరికి ... సూర్యోదయమై చిందడానికి...
9. అలిగినట్లుంది చెలి ... అరచేతి గోరింట కళ్లలో పండుతూ...
10. మనసంతా చిందరవందర ... లోకమంతా మాయే అని అర్థమైనట్లుంది...
11. చలి చెలికి చేరకుంది ... వేదనా వేసవికి ఝడిసిందేమో...
12. గ్లిజరిన్‌తో కళ్ళు తడుస్తాయ్... గుండె తేలికపడదు ... కన్నీళ్ళు కొనుక్కోలేముగా...
13. జలయజ్ఞంట ... ఇక నీళ్ళు నేల నుంచి ప్రజల కన్నుల్లోకే...
14. పూలు చెట్లకే పూస్తాయి ... నీళ్ళు ... రాళ్ళకుక్కూడా... పూస్తాయిగా..
15. విశాలంగా పరుచుకుంటోంది చెట్టు ... గొణుక్కుంటోంది రాల్తూ పండుటాకు...
16. మనిషి నుంచే మాటలు... మనసు నుంచి కవితలే...
17. వెర్రి క్షణాలు వేచున్నాయ్ ... అక్షరాలు చేసి ఏక్ తారలోకి వదలమంటూ...
18. కవిత్వం ... ఋతువులు ఆశ్రయించే అక్షర వృక్షం...
19. వసంతపు క్షణాలీయవూ ... కోయిల రాగాలిస్తా...
20. రాతిరి నా రత్న పేటిక ... నడిరేయి స్వప్నాలున్నాయ్...

# కృష్ణ సమీరాలు

– కళ్యాణ్ కృష్ణ కుమార్ కరణం, చీరాల

1. నాన్నెప్పుడూ నడిచే సంద్రమే.. ఆటుపోట్లను మౌనంగా చిరునవ్వున బంధిస్తూ
2. అనురాగాల దీవెనలద్దింది....అమ్మ తనమే బంగారం...
3. కలల ఆవల కలత తలపులు...నీ విసిరి కొట్టిన 'తలపూల' జ్ఞాపకంలో..
4. పల్లవిస్తోంది 'పిల్ల'గాలి...అమ్మపాటకు ఊ కొడుతూ...
5. పగటి చుక్క, రేచుక్కకూ నిత్యం నీళ్ళోస్తుంది...అమ్మతనం నింపుకున్న కడలి..
6. 'సరిగమ'కాలే....'పద' జతులు... 'నీసా'న్నిధ్యంలో..
7. ఎన్ని సంధ్యారాగాలో.....జీవిత నిశిలో వెలుగుపాట
8. పాడే కోయిల ఒక్కరున్నా చాలు...నలుగురి మనస్సు నెగ్గడానికి
9. విధాత తలపు బహు గొప్పది...నా అనే వాళ్ళని కలిపి స్నేహాన్ని సృష్టించాడే...
10. ఊహల రెక్కలకు అడ్డేముందీ....ఉక్కు పంజరాన ఊసలెన్ని ఉన్నా
11. భువనమంతా విపినం చేయనూ...నీరెక్కల సవ్వడికి విశ్రాంతి నిస్తానంటే....
12. చెలిమి నిర్వచనం తెలుస్తోంది...నీ పదముల కూరిన అక్షరాల నాస్వాదిస్తుంటే..
13. గతాన్ని తవ్వుకుంటూనే ఉంటా..నువ్ తలపుకు వచ్చిన ప్రతిసారీ...
14. ప్రకృతిలో ప్రతిదీ అందమే... చెట్టు, పుట్ట, చినుకు, కులుకు, నువ్వూ, నీ నవ్వు
15. కవితలన్నీ దాసోహమన్నవి...నీ చెలిమి చిత్రాలకి
16. నిశ్శబ్ద సంగీతమే...ఏకాంతంలో ఒకటైన వేళ
17. నీదే కదా స్నేహం ...చిమ్మచీకట్లలోనూ చేయి వదలక
18. కవిత చిక్కని చీకటి పాటవుతోంది...ఆకలికేకల సంగీతంలో
19. మరీచికగా మారావేమో...కలలో మాత్రమే కవ్వింతవై కనిపిస్తూ..
20. నిను పిలవాలంటే నాకున్న ఆయుధం ఒకటే...నా కాలి అందె...



# కృష్ణ తారంగం

– బాల కృష్ణవేణి చావలి, హైదరాబాద్

1. అమావాస్యను అప్పుడిగా... తారలతళుకులు మరింతగా చూడాలని...
2. శ్రావణం ముసురేసుకుంది... రోహిణీ రేరాజులకు ఏకాంతపు ముసుగు వేస్తూ...
3. ఏకాంతపు వీవన వీయవూ... మన మధుర జ్ఞాపకాలను పునరావృతం చేస్తూ...
4. నీరెండకు నీరాజనాలు... నీలాల ముంగురులపై మెరుస్తూ... మోము కనిపిస్తూ...
5. ప్రేమ చిత్తడిలో మది కమతం... ఎల్లప్పుడూ సుసంపన్నమైన పంటలనిస్తూ
6. అక్షరాల్లోనూ నిధి నిక్షేపాలున్నాయి... దాచుకోగలిగిన వారికే దక్కుతూ
7. పదాలకు పరాకు ఎక్కువైంది... ప్రేమలకు సొబగులు అద్దీ అద్దీ...
8. ప్రపంచం అంతా సమృద్ధిగా వ్యాపించింది... మాతృభాష వదలి ఆంగ్లీకరణ...
9. మోనాలిసా నవ్వినందుకే... ప్రేమికులకు క్రొత్త ఆశలు చిగురించాయి ప్రేమపై...
10. పువ్వుల నావలో నీకై చూశా... ఒడ్డున నిలబడి మైమరపించాలని
11. మనసు విసుక్కుంటోంది... ఈ మరబొమ్మకు మనసిచ్చానేవిటా అని...
12. మేఘమాల వలపుగీతమట... తారాచంద్రుల రాగమాలికలతో పోటీపడుతూ...
13. మోనాలిసా నవ్వినందుకే... మీకు తెలియని నిగూఢ అందాలు నాలో చాలా ఉన్నాయని
14. విసుక్కుంటోంది మనసు... నా ఆర్తిని గుర్తించరేమిటీ అని...
15. ఊహల్లో బ్రతకలేకున్నా... వాస్తవాలు వ్యత్యాసాలతో ముడిపడుట వలన.
16. ఒయారపు నయాగరాలు విస్తుపోతున్నాయి... నీ మేలిమి వంటి మెరుపుల మలుపులకు
17. పురుష అహానికి వేవేల నారీమణులు బలౌతుంటే... ఉద్ధరించే నాధుడేడి...
18. తలపులను తరిమేశా... నీ సాన్నిహిత్యమే సార్ధకమని...



# అక్షర శరాలు

- యస్. ఝాన్సీరాణి, బెంగుళూరు

1. యవ్వన ఒయ్యారమే...చివరి మజిలీకి తీపి కబురులుమోస్తూ
2. అద్దం అదే....నా రూపమే కాలానుగుణంగా రోజురోజుకు మారిపోతూ
3. ఎన్ని సంధ్యాదీపాలో గగనంలో....నెలరాజు రాకను ఎదురుచూస్తూ
4. దోబూచులాడే చెలినే నేను....అందీ అందక ఆటాడిస్తూ
5. మనసెన్ని బడబాగ్నులను దాచుకుందో....కడలిగర్భంలా
6. అదృష్టవంతులమే మనం....కలలైనా స్వంతమైనందుకు
7. ఆగని నదీ ప్రవాహమే నేను....గమ్యం వైపు దూసుకెళ్తూ ముందుకు
8. మనసుకెంత హాయో....నీ ఊహలలో విహరిస్తుంటే
9. దూరమెప్పుడూ భౌతికమే....మనసులెప్పుడూ దగ్గరే
10. జ్ఞాపకాలు మిగుల్తున్నాయి....మనుషులు మమతలు దూరమై
11. కరిగిపోతుంది కాలం....లక్ష్యసాధనలో రోజులు క్షణాలుగా
12. నిదురరాని ఆషాఢం....నిదురపోని శ్రావణం, అక్కచెల్లెల్లేగా
13. ఎదురుచూస్తుంటారందుకే.....అందమైన భవిష్యత్తుందనే ఆశలతో
14. అన్ని జంటలకు ఆషాఢముంటే మేలేమో....కొందరు బాధపడ్తూ, కొందరు ఆనందిస్తూ
15. ప్రతిరోజు పున్నమి వెన్నెలే....అక్షయమంటి నీవలపు తోడుంటే
16. సుఖదుఃఖాల సుదీర్ఘ ప్రయాణమే....జీవనగమ్యం చేరాలంటే
17. గెలుపేలక్ష్యంగా....తిరుగులేని పోరాటం
18. మెట్టుమెట్టుకు నీ పయనం....గమ్యానికి చేరువగా
19. వెన్నెలనిచ్చే జాబిల్లివి నీవు....ఏక్తారవినీల ఆకాశాన

# హృదయ స్పందనలు

- లక్ష్మీ వేలమూరి, హైదరాబాద్

1. నన్ను నన్నుగా వుండనీయవేం... నీరూపాన్ని కళ్ళ నుండి కదలనీయక
2. వేయి కళ్ళతో వెదకినా తారకు జాబిలి దూరమే... నాకు నువ్వులా
3. నా మనస్సు నీ మనస్సు మమైకం..... నువ్వు నేనే ఎవరికి వారం
4. నీ తలపుల వర్షంలో తడిసిపోయా... నీ స్పర్శతో ఆరబెట్టవా
5. కడలికెంత ఆరాటమో... ఆలల తాకిడితో నింగినందుకోవాలని
6. నా హృదయమేమో పిడికిలి... నా ఆశలు అంతులేని కడలి
7. కడలి గాంభీర్యం తుఫానుకు హెచ్చరిక...నీ గాంభీర్యం నా జీవితానికొక సవాలు
8. నేనూ నువ్వూ కడలి నింగి లాంటి వాళ్ళం.. ఎప్పటికీ కలుసుకోలేని ప్రేమికులం.
9. కడలి నేనూ నెచ్చెలులం... బాధలు నాలో, రహస్యాలు తనలో దాచిన సారూప్యంలో
10. కన్నీటి కడలిలో మునకలేస్తున్నాయి నా కన్నులు... నీ జాడతెలిసిరాక.
11. నీ హృదయం కడలిలాంటిదని ఎన్నో రహస్యాలు దాచావని ఆలశ్యంగా తెలిసి.
12. అలల పోట్లకు లెక్కయే లేదు... తట్టుకుంటున్న గంభీరపు కడలికి
13. నీ వియోగ గరళమ్ము మింగుతూ నీ జ్ఞాపకాల్లోనే మిగుల్తున్నా.
14. కరిగిపోయింది కాలం... నీ శోకగీతమ్ములాలపించుటలోనే
15. నువ్వా నేనా అనే అంతర్మథనాల్లోనే కరిగిపోతోంది కాలం
16. నా జీవితం ఎవరూ వినలేని చీకటి పాటగా మిగిలింది.
17. ఆశల్ని నువు మోసుకెళ్ళావు... జ్ఞాపకాలే మిగిలాయి చేదు కలల్లా
18. గత చరిత్ర నక్షత్రమై నేలవాలితే.. నీ ప్రేమ వురితాడై నా కోసం వేలాడింది.
19. పున్నమి నీవయితే... వెన్నెల రేఖపై నిను పెనవేయాలనుంది

# సొగసు పూల వాన

- పద్మావతి యం.వి.యస్., ప్రొద్దుటూరు

1. అరచేతి గోరింట దిద్దిన ఎరుపు... నా చెక్కిళ్ళలో నీ జ్ఞాపకాల మైమరపు కన్నులో..
2. జ్ఞాపకాల తోటలోని ముద్దమందారం.. నీవు నాకు పరిచయమైన ఆ క్షణం.
3. నీ మది గదికి తోరణమై ఉన్నా... పూసిన చిరునవ్వుల మాలలల్లి..
4. మూతి "ముడవనేల" వలపుల వేళ... తీర్చ వలసిన ముద్దు "ముడుపు"లెన్నో ఉండగా.
5. నీ వలపు వానలో తడవాలని ఎదురుచూస్తున్నా... గ్రీష్మానికి వాడిన పూలతీగనై.
6. నీ ఊసుల జ్ఞాపకాలు అగరుధూపంలా.... మదిలో సుగంధాలు సుడులు తిరుగుతూ..
7. తడవ తడవకూ అలుకబూనకు.. ఎడబాటు లోయలోకి నను తీసేస్తూ..
8. వెన్నెల మెట్ల వీణనై మూర్ఛనలు పోతాను.. నీ కొనగోటితో నన్ను శృతిచేస్తుంటే..
9. తనువులే వేర్వేరు... ప్రాణం ఒక్కటే ప్రేమారాధనలో మనసులు లయం అయ్యాక..
10. నాలుగు ఆధరాలు పాడే మౌనమంత్రాలు... తొలిముద్దులో తీపి ఆవిరులు..
11. నీ అలకల మౌనానికి నా అధరాల జవాబు.. వాలిన నా సొగకన్నుల సాక్షిగా..
12. అరచేత ఆషాడం గోరింట ఎరుపు... నునుసిగ్గై నా చెక్కిళ్ళలో ప్రతిబింబిస్తూ..
13. విరహము కూడా మధురమని ఎవరన్నారో.. నాకు గుండె చీల్చినట్టుందే..
14. అలిగి అలిగి అలసిపోయావు... నా చిరునవ్వుల జల్లులలో సేదదీర్చనా.
15. నీవు దగ్గరలేని వసంతం కూడా గ్రీష్మమే... విరహపు వేడి నిట్టూర్పులతో..
16. తలపుల తోరణాలు గుదిగుచ్చి, ఎదురు చూస్తున్నా నీకోసం... కలల వాకిట్లో
17. నిద్రకు దూరం చేసింది.. మూసిన కనురెప్పల మీద నువు చేసిన ప్రేమ సంతకం.
18. వలపు ఊసుల విందులో గులకరాళ్ళు.. నీవు నా మీద అలిగిన ఆ క్షణాలు.

# మౌనాక్షరాలు

- వాణి కోరటమాద్ది, విశాఖపట్నం

1. అనాథలమే.... పాలకుల నిర్లక్ష్యానికి సమిధలమౌతూ...
2. వేదన నిండిన జీవితాలు... రాలిపోతూ స్వప్నాలు..
3. అడవి మనసు.. ఆహ్లాద పరిచే హరిత వర్ణం..
4. వర్షం కానరాకున్నా.. రైతన్న కన్నీటి వర్షానికి కొదవలేదు
5. చిగురిస్తున్న ఆశలు చేజారిపోయాయి... చిరునవ్వులు జ్ఞాపకాలై మిగిలాయి
6. వంటగదే స్వర్గమేమో.. ఇక వేధించే మగని గెలువ లేక..
7. నీ మౌనం భరించలేక కడలి ఒడిలో సేదతీరుతున్నా... కాలం తీరం చేరాలని!
8. నడిసంద్రంలో నిలుచున్నా.. ప్రేమ లేని హృదయాన్ని నిమజ్జనం చేద్దామని
9. అది అంత్యాల మధ్యన మెట్టు మెట్టు అనుభవమే... గగనపు అంచుల దాకా!
10. బాట చూపే వారు లేక బరువులు మోస్తూ బ్రతుకు గడిపేస్తూ బాల్యం
11. ప్రశ్నగా మిగిలిన భూమి భవిత... సాంకేతికతే శాపమై..
12. ఏటికి ఎదురీద లేక కాటికి పోతున్నా.. నీ జ్ఞాపకాలు మోసుకుంటూ
13. అమృతమైతేనేం... మాతృత్వపు మాధుర్యం ముందు తీసికట్టేగా?
14. తొలకరి చినుకుల తన్మయత్వం... చెలిసాన్నిహిత్యంలో అవధిలేని ఆనందం
15. చినుకుతో అవనికి ఆత్మీయబంధం... ప్రేమికులకు వలపుబంధం
16. చింతలతో చితికిపోతూ నా మది... చిరు ఆశలూ దూరమౌవుతూ నీ హృది
17. హృదయాన్ని చేతబూని వేచి ఉన్నా... దిగంతాలలో ఎక్కడున్న దిగిరావా ప్రియా!!
18. కన్నీరు ఇంకి ఘర్మజలం ఎండి ఇక మిగిలింది రైతన్నకు రుధిరమే
19. నమ్మకము, లక్ష్యసాధన ఆత్మ విశ్వాసానికి ఆయువుపట్టు
20. చెదిరిపోని చెలిమి... చిరకాలం చిగురిస్తూ చిరునవ్వులు చిందిస్తూ!!

# కోటి పలుకులు

- కోటేశ్వరరావు మట్టా, హైదరాబాద్

1. బాల్యంలోకొకసారి తిరిగెళ్ళాలి ... వదిలేసొచ్చిన ఆనందాన్ని తడిమేందుకు...
2. సిరాను నింపుకున్నా ... నేటినీ రేపటి చరిత్రగా లిఖించేందుకు
3. ఏకాంతపు వెన్నెల్లో తడుస్తున్నా ... నిశీధి నిట్టూర్పులను ఆర్పేందుకు
4. సంకల్పాన్ని నెత్తికెత్తుకున్నా ... ఎన్నో ఆశలను నింపుకున్నాయవి
5. చిలిపి సయ్యాటల్లో ముంగురులు ... తెలుసుకో మది ముచ్చట్లంటూ
6. పల్లవిస్తోంది పిల్లగాలి ... చెలి సోయగం పరిమళిస్తుంటే
7. ఎన్ని సంధ్యాదీపాలో గగనంలో ... రాతిరి రారాజుకై ప్రణయగీతికలాలపిస్తూ
8. ఆ చేతికే తెలుసు ఒయ్యారాలన్నీ ... కుంచెతో ' చిత్రాలు ' పోతూ
9. వనితలు ధీరోదాత్తులే ... కథలై, కవితలై చరిత్రను వెలిగిస్తూ...
10. గుప్పెడంత స్థైర్యాన్నివ్వు ... విశ్వమై వ్యాపిస్తా, శాసిస్తా ...
11. చిరునవ్వుల లేపనమేస్తావా ... అలజడుల గాయమైన మదికి
12. నాజూకు నగిషీలవి... కాసులకు సౌఖ్యాలిచ్చే మైనపుబొమ్మలవి
13. తన అంతరంగం ఒక అంతుచిక్కని కడలి ... తుఫాను ముందటి ప్రశాంతతలా
14. వాస్తవ తీరం చేరాల్సిందే ... ఎంతటి ఆర్భాటపు అలలైనా
15. అంతుచిక్కని రహస్యపు లోతులెన్నో ... జీవన కడలిలో
16. కళ్ళతోనే సమస్యకు పరిష్కారమా ... నటనంటే నీదే సుమా!!!
17. చేయూతనివ్వాలి ... మొలకెత్తే ప్రతి విత్తూ మానై నీడ నివ్వాలంటే!!!
18. ఊహలకి ఆశల రెక్కలు కడుతున్నా ... విజయానికి శాశ్వత చిరునామవ్వాలని
19. అక్షరాలకు అహంకారమంటినట్టుంది ... ధన మదం సోకిందేమో
20. ఆషాఢం ఆడువారి వేడుక ... విరహాలతో కానుకల దోపిడి జరిపేందుకు

## తా'రాజు'లు

– రాజేష్ యాళ్ళ, విశాఖపట్నం

1. పండుటాకులయ్యాయి జ్ఞాపకాలు ... నీ కోసం చూసి చూసి
2. వృద్ధాప్యం ఎదురుచూపులు ... మృత్యుశిశిరానికై
3. మాతృదినోత్సవాలు ఘనంగా చేస్తున్నారు కొడుకులూ, కూతుళ్ళూ... వృద్ధాశ్రమంలో
4. అమ్మ, నాన్న, భార్య, భర్త వీళ్ళందరికంటే ఆత్రుతగా చూస్తోంది ... మరణం
5. నీలాకాశాన్ని చూస్తే నిష్క్రమించిన నాన్న ... నీరిడిన నా కళ్ళకు కనిపిస్తూ
6. కొబ్బరాకుకూ భావుకత్వమే ... నీ ముఖంలో కొత్త అందాలు అద్దుతోంది వెన్నెలతో
7. కలంకుర్రాడు తనువెల్లా కితకితలు పెడ్తూంటే తన్మయమౌతూ ... కాగితకన్నె
8. పసిపాప ఎంత గుక్కపెట్టి ఏడ్చినా క్షణాల్లో ఆపేసే అద్భుత మీట ... అమ్మ ఒడి
9. రుద్రుడైతే గంగమ్మకేం ... తన తలంటు తనదే శివుడికి
10. పరమ లంచగొండిని నేను ... ముద్దులతో మాత్రమే సరిపెడితే ఎలా?
11. అలవాటే ఆమెకు తల వంచడం ... సరిగ్గా పెళ్ళి రోజునుండే
12. నపుంసక చట్టాల్లో నలిగిపోతూ ... నారి!
13. రెండూ బొమ్మలే ఉన్న నాణెంలా ... రెప్పవేసినా మూసినా ఎదురుగా నీవే!
14. పాడు కోడి ... మనం నిద్రబోతుంటే కూస్తుందేమిటో
15. బాల్యమే బావుండేది ... పెద్దరికపు వ్యసనంలో కూరుకుపోయాగా
16. రాతి హృదయమే నాది ... రాముడివై రా మరి
17. చూపుల నాగలితోనే దున్నేస్తావు మదిబీడునంతా ... పచ్చని ప్రేమ పైరుకి
18. ఎంతకూ ముగియదేం ... నీ తలపుల ధారావాహిక!
19. అలసిన చందమామ ... మబ్బుల రుమాలుతో చెమట తుడుచుకుంటూ



# తారా కిమ్మీరం

- సోమయాజి అర్క, భీమవరం

1. ఒరుసుకు ప్రవహిస్తున్న ఊసుల నది....ఎంత ఘాటు ప్రేమయో ?
2. రేయింబవళ్ళు నీ తలపే....కలలోనూ నీ పిలుపే
3. చిరుగాలిలా చలిపెట్టకు....విరి జల్లులా నను ముట్టకు
4. సూర్యుడికి మృతిలేదు ఆత్మలా....ఉదయాస్తమయాలేతప్ప
5. జీవితం కరిగి ఆవిరౌతోంది....హారతి కర్పూరంలా
6. వెన్నెల ఎంతకీ వెళ్ళనంటోంది....రాత్రి కన్నెను వీడలేకేమో
7. పల్లవిస్తోంది పిల్లగాలి....పరిమళిస్తోంది ప్రేమ తూలి
8. దిగులు మేఘం కమ్ముకొంది....మనస్సముద్రాన అల్పపీడనంతో
9. ఎన్ని సంధ్యా దీపాలో....ఆకాశ చుక్కల పందిట్లో
10. నవ్వితే పోయేదేముంది...నవ్వడం కూడా ఒక కళే కదా
11. చెక్కలి వనంలో ఎరుపు గులాబీలు...ఏం సిగ్గు ముంచుకొచ్చిందో
12. నా ఎదలో వెలుగుతూనే ఉంటుంది...నీ ప్రేమ ప్రమిద లేని దీపంలా
13. వలపుల పంజరం వలేసింది...ఎన్ని చిక్కుముళ్ళు విప్పి బైటపడిందో
14. నీ పెదవుల చిరుహాసం....నా అక్షర దరహాసం
15. ఊహల్లో ఆకాశానికి నిచ్చెన వేశా....సూరీడు చేతికందితేనా?
16. ఎంతోదూరం చేరుకొని అలసిపోయాను....గమ్యం చిక్కనేలేదు
17. అపార్థాల గోళ్ళు పెరిగాయని...వేళ్ళు కత్తిరిస్తామా?
18. గారడీ కవితకు ఒరవడి దిద్దుతున్నా...ఆరడులు తప్పవేమో!!!
19. కుర్ర వెన్నెలకెంత సిగ్గో....ఆమె బుగ్గను తాకడానికి
20. అందం ఎప్పుడూ సనాథే...సుఖసంతోషాలు తోడుంటే

# విశ్వతారలు

- విశ్వకర్మ యస్.యన్.ఆర్., కరీంనగర్

1. మబ్బు పూలు కురుస్తున్నాయి ... నీ చెలిమిలో పరిమళాలు వెదజల్లాలని ..
2. ఎన్ని యాగాలు చేయాలో ... నీ స్నేహం పొందాలంటే ..
3. మల్లెలతో స్నేహం చేస్తా ... నీ సిగలో విరబూస్తానంటే ..
4. స్నేహ కుసుమాలే విరిశాయి ... ఏక్ తార సమక్షంలో ..
5. ఒంటరిననుకున్నా ... నీ స్నేహ హస్తం తోడుందని మరచి ..
6. కొత్త ఆశలే మొగ్గలేస్తున్నాయి ... నీ స్నేహం మొలకెత్తాక ..
7. పచ్చదనం ఊపిరిపోసుకుంటోంది ... హరిత హారం పుణ్యమాని ..
8. కన్నుల కడలికి లోతెక్కువే ... ఎంత శోధించినా అంతు చిక్కని భావాలతో ..
9. పరిమళాలు వెదజల్లుతున్నాయి కుసుమాలు ... మన స్నేహంలా ..
10. నా చెలిమి పుస్తకంలో ... ప్రతి పేజీలో నీవే ..
11. ఎలా మరువను ... మన చెలిమి తాలూకు జ్ఞాపకాలు ..
12. హంసలే నడకలు నేర్చాయట ... నీతో చెలిమి చేసి ..
13. పరిమళమై నన్ను చుట్టేసింది ... ఈ స్నేహ బంధం ..
14. అక్షరాలతో స్నేహం చేస్తున్నా ... ఒంటరిననే భావన దరిచేరకుండా ..
15. ఎన్ని సహస్రార్చనలు చేయాలో ... మన చెలిమి శాశ్వతం అవ్వాలంటే ..
16. గుండె గుడిలో కొలువయ్యావు ... స్నేహమూర్తివై ..
17. ఎంత తాగినా తనివితీరట్లేదు ... నీ స్నేహామృతాన్ని ..
18. నీ చెలిమి కొలనులో కలువనయ్యా... నీ స్నేహం కోసం ..
19. ప్రేమే నా ఆయుధం ... ప్రపంచంతో స్నేహం చేసుకోవడమే నా గమ్యం ..
20. ఎంత చూసినా మళ్ళీ చూడాలనిపిస్తుంది ... వెన్నెల్లో నీ నవ్వులని ..

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Ek+Tara**

* * *